నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం, 28 జనవరి, 2024 | పేజీలు - 4









నేటి ఫోకస్ కథనానికి స్పందన

## అక్రమంగా ఇసుక తరలిస్తే..

# కఠిన చర్యలు

- తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్
- ముజాహిద్ పురం,కాకరవాయి గ్రామాల పాలేరు వాగును క్షేత్రస్థాయిలో సందర్శించిన తహసిల్దార్
- అక్రమంగా ఇసుక తరలిస్తే.. పీడియాక్ట్ నమోదు చేస్తాం

**తిరుమలాయపాలెం, జనవరి 27 :** తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం, కాకరవాయి గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయం నేటి ఫోకస్ న్యూస్ పత్రికలో ప్రచురించిన ఇసుక మాఫియా కు బ్రేకులేవి.? అనే కథనానికి స్పందించిన మండల తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్, ఆర్ఐ వీరయ్య ముజాహిద్ పురం,కాకరవాయి శివారు నుంచి ప్రవహిస్తున్న పాలేరు వాగును సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, పట్టుబడిన వెంటనే పిడి యాక్ట్ నమోదు చేస్తామని తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ అన్నారు. అందుకోసం రెవెన్యూ సిబ్బంది నిఘ పకడ్బందీగా గ్రామాలలో నిర్వహిస్తామని ఆయన ఇసుక మాఫియాని హెచ్చరించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ముజాహిద్ పురం సర్పంచ్ పుల్లూరి యాకమ్మ నాగరాజు, గ్రామ సెక్రెటరీ రమేష్, రెవిన్యూ సర్వేయర్ పాల్గొన్నారు.



## పాలకుర్తి నియోజకవర్గాన్ని.. అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా..

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 27:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని ఫతేపురంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ. 20 లక్షలు, మడిపల్లిలో ఆర్ జిఎస్ఏ నిధులు రూ.20 లక్షల నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను శనివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ లు, కార్యదర్శులకు శాలువా కప్పి సన్మానం చేసి వారి కుర్చీలలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరిపై ఉందని, రాష్ట్రాన్ని నడిపించడంలో సచివాలయం ఎంత కీలకపాత్ర పోషిస్తుందో, గ్రామాన్ని నడిపించడంలో కూడా గ్రామపంచాయతీ అంత కీలక పాత్ర పోషిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీ అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్యారెంటీలను కూడా అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉంటానని, ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చన్నారు. గ్రామాల

మిగతా2లో

## ఇందిరమ్మ డెయిరీ..

# ఏర్పాటు చేస్తా

**మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం**

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- చిన్న మండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయిస్తాను
- చింతకాని మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని జనవరి 27:** స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను పారిశ్రామిక వేత్తలు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరీ ని ఏర్పాటు చేయడానికి కసరత్తు మొదలైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో రైతు వేదిక భవనాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

వివరాలు 2లో

# యావత్ బంజారాజాతి సాహిత్య కోవిదుడు కేతావత్ సోంలాల్

- పద్మశ్రీ అవార్డు వరించడం బంజారా జాతికి గర్వకారణం
- జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందునాయక్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 27:** బంజారా జాతి ముద్దుబిడ్డ, బంజారా జాతి సాహిత్య కోవిదుడు కేతావత్ సోంలాల్ నాయక్ కు పద్మశ్రీ అవార్డు వరించడం యావత్ బంజారా సమాజానికి గర్వకారణమని టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కమిటీ సభ్యుడు చందునాయక్ అన్నారు. శనివారం హైదరాబాదులో పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన కేతావత్ సోంలాల్ నాయక్ దంపతులను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆకుతోటభావి తండాకు చెందిన కేతావత్ సోంలాల్ నాయక్ భగవద్గీతలోని



701 శ్లోకాలను తెలుగులిపిలో బంజారా భాషలో అనువదించినందుకు కేంద్రప్రభుత్వం సాహిత్య విభాగంలో భారతదేశంలోనే గర్వించదగ్గ అత్యున్నత స్థాయి పురస్కారం అయినటువంటి పద్మశ్రీ అవార్డుకి ఎంపిక కావడం యావత్ బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. సోంలాల్ నాయక్ రచించిన భగవద్గీత అనువాదాన్ని టీటీడీ 2014లో ప్రచురించిందని, భగవద్గీత శ్లోకాలు బంజారాలకు సులభంగా అర్థం కావాలనే ఉద్దేశంతో భగవద్గీత శ్లోకాలను బంజారా భాషలోకి అనువదించారని తెలిపారు. తాను ఎంతో కష్టపడి బంజారా భాషలోకి తీసుకువచ్చిన శ్లోకాలను అచ్చువ్వడానికి సుమారు 35 ఏళ్లపాటు నిరీక్షించాల్సి వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా బంజారాల యొక్క ఆచార వ్యవహారాలు, ప్రత్యేక సాంస్కృతి సాంప్రదాయాలు, వైవిధ్యపర మైనటువంటి ఈ జాతి యొక్క ప్రత్యేకతను తదుపరి తరాలను అందించడంలో తన సేవలు ఇంకా కొనసాగాలని, జాతి ఖ్యాతిని దేశ నలుమూలలా విస్తరింప చేయటంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బంజారా భాషలో తలపు 200లకు పైగా పాటలను రాశారని తెలిపారు. సోమ్లాల్ పద్మశ్రీ ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. బిక్షునాయక్, నాగేందర్ పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- బి.శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వెట్టి చాకిరీలో అస్తిత్వం కోల్పోతున్న విశేష కార్మిక వర్గ లోకానికి కొత్త జవసత్వాలు నింపుతూ నూతన కార్మిక చట్టాలకు ఊపిరిగా ఏఐటీయూసీ నాటి నుండి నేటి వరకు నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ 2024 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్స్ ను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ నేతృత్వంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశంలో కార్మిక వర్గం లేకపోతే ఉత్పత్తి లేదని ఉత్పత్తి ఆగిపోతే అభివృద్ధి శూన్యమని అన్నారు. ఆధునిక ఈ కాలంలో దోపిడి కొత్త పుంతలు తొక్కుతూ కార్మికులకు తెలియకుండానే కష్టజీవులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మారుతున్న రాజకీయ ఆర్థిక సామాజిక అంశాల పట్ల నిరంతరం చైతన్యవంతమవుతూ శ్రమజీవులే పాలన దీషులుగా రాణించాలని అభిలాషించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఏఐటియూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా



మద్దతునిచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తీవ్రమైన కృషి చేసిందని అన్నారు.కార్మికులకు కనిస వేతనాలు అందించేందుకు కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృషి చేసి తగిన నయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నేత జి.రమేష్,ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులు శ్రీను,నరసింహ, లింగం శెట్టి, ప్రభాకర్ రెడ్డి,నరేందర్, శ్యామ్,మోహన్,రాము,ఉదయ్ కళావతి,చిన్నమ్మ,శకుంతలమ్మ బాలేస్వరి,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

- ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు పకడ్బందీగా నిర్వహించాలి
- సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ ఎండి షర్ఫుద్దీన్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 27:**

వార్షిక పరీక్షలలో విద్యార్థులందరూ ఉత్తీర్ణతా శాతాన్ని పెంచే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఎండి షర్ఫుద్దీన్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. 10 వ. తరగతి సంబంధిత పాఠ్యాంశాల పూర్తి, ప్రత్యేక తరగతులు, హాజరు శాతం, అభ్యాస దీపికల తర్ఫీదు, నిర్వహణ అంశాలను పరిశీలించారు. సమ్మేటివ్ అసైన్మెంట్ జవాబు పత్రాలు, వారికి వచ్చిన మార్కులను పరిశీలించి విద్యార్థులు మరింత ఎక్కువగా మార్కులు సాధించేలా సంబంధిత బోధన నేతరులు చూసుకోవాలన్నారు. ఆయా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 10 వ. తరగతి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి



గణితంలో ప్రశ్నలు ఇచ్చి పరిష్కరించాలని చెప్పడంతో పాటు కొన్ని ప్రశ్నలను స్వయంగా పరిష్కరించి చేసి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉదయమే 10 వ. తరగతి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. కేజీబీవీ పదర పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. విద్యార్థులు అందరూ 10వ. తరగతిలో జి.పి.ఎ సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ కోఆర్డినేటర్ సూర్య చైతన్య, మండల విద్యాధికారి బాలకిషన్, సి ఆర్ పి సరూప, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..



(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, సీఈవో టి రమాదేవి, డిపిఓ శ్రీహరి ప్రసాద్,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, పిఆర్ డిఈ ప్రసన్నకుమార్, ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,ఎంపీఓ గౌస్, మండల కో ఆప్షన్ సభ్యుడు అంకుస్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,గ్రామ సర్పంచ్ లు గూడెల్లి సోమ నరసమ్మ వెంకన్న, వేల్పుల అంజలి ఐలయ్య, ఉప సర్పంచ్లు ఇట్టే మల్లారెడ్డి, నలుగురి రామలింగం,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, స్థానికులు మాధవరెడ్డి, నాగిరెడ్డి, యాదిరెడ్డి, వెంకటేశ్వర్లు,రాంరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకన్న,వార్డు సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేస్తా



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని జనవరి 27:** స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను పారిశ్రామిక వేత్తలు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరీ ని ఏర్పాటు చేయడానికి కసరత్తు మొదలైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో రైతు వేదిక భవనాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్, వాటర్ ప్లాంట్, చిన్న మండవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, కొదుమూరు లో గ్రామ పంచాయతీ భవనం, 33/11 కె.వి సబ్ స్టేషన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అమూల్ తరహాలో మధిర నియోజకవర్గంలో ఇందిరా డెయిరీ ఏర్పాటు చేయడానికి డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు బోనకల్ లో స్థలం కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పునర్విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును విస్మరించిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో తిరిగి డెయిరీ ఏర్పాటుకు కసరత్తు మొదలు పెట్టినట్లు చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. చిన్న మండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యల సైతం పరిష్కరిస్తానని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాలను అనుసంధానం చేస్తూ ఉన్న లింకు రోడ్లను ఈ ప్రవీణ్ వీడియో మార్చడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొంత మంది మహిళలు దళిత బంధు తమకు రాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు మన పెట్టుకున్నారు. వీలైనంత త్వరగా ఇప్పించాలని చేసిన విజ్ఞప్తికి అధికారులతో సమీక్షిస్తానని చెప్పారు.

# కవి నాల్లం శ్రీనివాస్‌కు సన్మానం




**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్ )జనవరి 27:** ఐఎస్ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, 21 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక తొలి సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక నెల నెల నిర్వహిస్తున్న కవుల జాతరలో భాగంగా ప్రభుత్వ భోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకలు త్యాగరాయ గానసభలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కవి సమ్మేళనంలో పాల్గొని కవితా పఠనం చేసినందుకు శ్రీ శ్రీ కళా వేదిక నిర్వాహ పెద్దలు శ్రీ శ్రీ కళా వేదిక మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, కవి, మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక ఎంతోమంది కవులను ప్రోత్సహిస్తూ వారిలోని ప్రతిభను గుర్తిస్తూ , వారి నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నెల నెల కవి సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ తెలుగు భాషను బ్రతికించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా డాక్టర్ కత్తి మండ ప్రతాప్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శ్రీ శ్రీ కళా వేదిక నిర్వాహ అతిరథ మహారథులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు...

# ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజుకు ఘన సన్మానం..



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ :జనవరి 27):** మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ ఆధ్వర్యంలో బహుజన ఉద్యమ నాయకుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజుకు ఘన సన్మానం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశ హాల్లో గురువారం మాదిగ జర్నలిస్టుల ఉమ్మడి పాలమూరు జిల్లా జర్నలిస్టుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర సుపరిచితుడు,ఉమ్మడి జిల్లాలో ఎంతో మందిని చైతన్యపరిచి ఆర్థికంగా,సామాజికంగా అండగా ఉంటూ వారికి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తున్న జెట్టి ధర్మరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ జెట్టి ధర్మరాజు ఈ ప్రాంతంలోనే కాకుండ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అనేక ఉద్యమాలను చేసి తెలంగాణ సాధనలో కూడా తన వంతు బాధ్యతల నిర్వహించి ఓ పక్క ఉద్యోగాలు చేసుకుంటూ మరోపక్క ఉద్యమాలను చేస్తూ ప్రజలను చైతన్యం పరుస్తూ తమ సొంత ఖర్చులతో టెంట్లు ఏర్పాటు చేసి వంటావార్పు కార్యక్రమాలను చేసి తెలంగాణ సాధన కొరకై ఎన్నో అవమానాలు,పోలీస్ స్టేషన్లో కేసులు ఎదుర్కొన్న తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఏ రోజు మరువకుండా ఉన్న మహెూన్నతమైన వ్యక్తి ధర్మరాజు అని అన్నారు.గత 30 సంవత్సరాలుగా తన కుటుంబాన్ని వదులుకొని ఒక సామాజిక బాధ్యత నెత్తిన పెట్టుకొని ఏ బి సి డి వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని తాను ఒక మాల సామాజిక వర్గానికి చెందినవారు అయినా మాదిగ సామాజిక వర్గానికి సహకరించిన మానవతావాది జెట్టి ధర్మరాజు అని,తన సొంత సామాజిక వర్గమైన కొంతమంది తనపై సామాజిక మాధ్యంలో కూడా అతనిని బెదిరించి అనేక రకాల హింసకు గురిచేసిన తాను పట్టించుకోకుండా మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి పూర్తి సహకరించిన గొప్ప మనసున్న మహారాజు జెట్టి ధర్మరాజు అని ఆయన కొనియాడారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి జిల్లా సమావేశం ఏర్పాటు చేసుకున్న సందర్భంలో ఇక్కడ మీటింగ్ కు వచ్చినటువంటి జర్నలిస్టులకు ఆదిత్యానిచ్చి ఇంతమందికి ఆకలి తీర్చిన అన్నదాతనే కాకుండా గొప్ప మనసున్న మహా రాజు జెట్టి ధర్మరాజు అని ఆయన అన్నారు.ధర్మరాజు చేసిన మేలును, సహాయాన్ని ఎప్పుడు ఎం జె ఎఫ్ మరువదని అన్నకు ఏ కష్టం వచ్చినా ఏ సహాయం కావాలన్నా ఎంజిఎఫ్ ముందుంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఈ మీటింగ్ కు వచ్చిన మాదిగ జర్నలిస్టు సోదరులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన జెట్టి ధర్మరాజు కు మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర,ఉమ్మడి,నాగర్ కర్నూల్ ఫోరం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటేష్, ఏం జే ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్,భువనగిరి యాదాద్రి ఎంజీఎఫ్ అధ్యక్షుడు శ్యామ్,ఏం జే ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్, ఏం జే ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పరుశురాం,ఏం జే ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ పోలే నరేందర్,నాగర్ కర్నూల్ ఎం జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్,ఉపాధ్యక్షుడు రాజు,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి విష్ణు, ఉపాధ్యక్షుడు కుర్మయ్య,ఎం జె ఎఫ్ జర్నలిస్టులు వంగూరు జయశంకర్ కృష్ణ,చెన్నయ్య,రమేష్ సాంబశివుడు,బంగారయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం



**నేటి ఫోకస్ న్యూస్ జనవరి 27 మిర్యాలగూడ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన నల్లగొండ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ ల తో కలిసి పాల్గొన్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు.



## సాగునీరు విడుదల చేయాలి

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 27:** చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యం.గిరి మాట్లాడుతూ ముఖ్యంగ జిల్లాలో పంటలకు సాగునీరు అందించాలని ఇప్పటికే రైతులు మిర్చి పంట తెగుళ్లు వచ్చి నష్టపోయారని వారిని ఆదుకోవాలని అనంతరం మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారని కనుక సాగర్ నుండి నీరు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుంది.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలయ్యే విధంగా చూడాలని తన పాలన తీరు చూస్తుంటే గత పాలకులు చేసిన విధంగా తమ విధానాల తీరు కనపడుతుందన కొత్తసీసాలో పాతసార అన్నట్లుగా స్పష్టంగా కళ్ళకు కనిపిస్తుంది ఉద్యోగాలు కావాలని పోరాడిన విద్యార్థులపై లాఠీ చార్జీలు చేసిన పెద్దమనిషికి ఇప్పుడు ఉద్యోగం ఇచ్చే డ్యూటీని ఇచ్చారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బెల్టు షాప్ లను ఎత్తి ఎత్తివేస్తాం హామీని అమలు చేయాలని బోనకల్ మండలం లో ఇప్పటికే పెద్ద ఎత్తున బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని ఎమ్మార్పీ రేట్లు కంటే అదనంగా ప్రతి బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు వరకు హెూల్ సేల్ రిటైల్ పేరుతో కౌంటర్లు పెట్టి మరీ అమ్మకాలు సాగిస్తున్నారని పేద ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆయన ఆరోపించారు తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపి బెల్ట్ షాపులను ఎమ్మార్పీ రేట్లు కంటే అదనంగా అమ్ముతున్న విషయం పై దృష్టి సారించి అరికట్టాలని లేనియెడల మండల వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు బోయినపల్లి పెద్దన్న రాము గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరునగరు గంగాధర్‌కి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావ్



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 27 :** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులు, స్వర్గీయ శ్రీ. తిరునగరు గంగాధర్ 4వ వర్ధంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గల వారి విగ్రహానికి తనయులు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన మిర్యాలగూడ మాజీ శాసనస సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ ఆలీ, దీరావత్ స్కై లాబ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మక్దూం పాషా, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం, 28 జనవరి, 2024

# ఢిల్లీలో కళాకారులతో కలిసి డబ్బు కొట్టిన ఎమ్మెల్యే

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 27**



అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ శనివారం రోజు తెలంగాణ భవనంలో తెలంగాణకు చెందిన డబ్బు కళాకారులతో కలిసి కళాకారులతోపాటు డబ్బు కొట్టడం జరిగినది. ప్రజలను ఏకృతం చేయాలంటే కళాకారులతోనే సాధ్యమని మనసులో దాగి ఉన్న కలను ప్రజలందరికీ తెలిసే విధంగా ముందుకు రావాలని తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటాదని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితోనే గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26 జరిగిన తెలంగాణ రాష్ట్ర శతకం ఏర్పాటు అయిందని చెప్పడం జరిగినది. అదేవిధంగా మీతో నేను కలిసి డబ్బు కొట్టడం ద్వారా చాలా ఆనందంగా ఉండాలని వారి ఆనందాన్ని చెప్పడం జరిగినది.

# నాగర్ కర్నూలు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా రామావత్ సంతోష్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 27**



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రామావత్ సంతోష్ గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట అధ్యక్షులుగా ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మరియు నియోజకవర్గంలోని విద్యార్థుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేసి దానిని గుర్తించిన రాష్ట్ర కమిటీ నాగర్ కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా రామావత్ సంతోష్ ను నియమించడం జరిగినది. అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా యశ్వంత్ ను నియమించడం జరిగినది ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేయడం జరిగినది.

## పెద్దాపూర్ సర్పంచ్ సస్పెండ్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 27:**
అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలోనీ శిరీష ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సార్ జారీ చేయడం జరిగిందని సంబంధిత గ్రామ అధికారులకు నోటీసు జారీ చేశారు. గ్రామపంచాయతీలో రూ.18,67,514 సరిపడా బిల్లులపై ఎంబీలు చూపించకపోవడంపై సర్పంచి సరళను విధులను ఉంటే సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం రాత్రి 8:30 కు నోటీసు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 2018 యాక్ట్ 37 (5) ప్రకారం సస్పెండ్ చేయడం జరిగిందనీ నోటీసు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా ఉండడం పట్ల స్థానికులు ఫిర్యాదు మేరకు సర్పంచిని సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకునికి నివాళులర్పించిన జడ్పీటిసి అనురాధ

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 27:**



అచ్చంపేట మండలంలోని ఆంజనేయులు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు సభావట్ వాసు నాయక్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకొని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ ఆంజనేయులు తండా సందర్శించి వారి పార్థ దేహానికి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సభావాట్ వాసు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళల్లో అండగా ఉంటాదని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగినది.

## బస్టాండు ఆవరణలో అపరిశుభ్రతను తొలగించాలి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 27:**
తొర్రూర్ బస్టాండ్ లో అడుగు పెట్టాలంటే ఇరువైపులా వన్ సైడ్ ఏటీఎం ఒక సైడ్ హోటల్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ ఎప్పుడు జనాలు కొద్దిగా ఉండే తొరూర్ బస్టాండ్ లో అపరిశుభ్రత తాండవిస్తోంది . దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు బస్టాండ్ లో అడుగు పెట్టాలంటే హోటల్ నుంచి వచ్చే మురుగునీరు ప్రయాణికులను ఇబ్బంది పెడుతుంది.బస్టాండ్ కు ఇరువైపులా రోడ్డు ఉండటం రహదారి ఉండటంతో ఆధారులన్నీ మురికినేటితో ప్రవహిస్తుండటంతో అపరిశుభ్రత నెలకొందని బస్టాండ్ లోపల సిసి రోడ్డు వెనుక ఖాళీ స్థలం ఉన్న చెత్త చెదారంతో నిండి ఉంటుంది నెలకు రెండు లక్షల రూపాయల పైన ఆదాయం ఉన్న తొరూర్ బస్టాండ్ శుభ్రత విషయంలో ఎప్పుడు అపరిశుభ్రంగానే ఉంటుంది దీనిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రజలు చెబుతున్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కి నివాళులర్పించిన బి.యల్.అర్




**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 27 :** కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దలు కి"శే తిరునగర్ గంగాధర్ గారి 4వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రౌండ్ వద్ద గల అయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళర్పి%శీ%చిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వారితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్ గౌడ్, రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**నేటి ఫోకస్ న్యూస్ జనవరి 27 మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణము వైదేహి టౌన్ షిప్ నందు గల బి.అర్.యస్ పార్టీ కార్యాలయం లో మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గంగుల స్వప్న ఇటివలే రోడ్డు ప్రమాదములో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు బి.అర్.యస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఈ సందర్భంగా మన మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు బి.అర్.యస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి 2,00,000 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. అట్టి చెక్కును వారి భర్త అయిన నాగార్జునకు మాజీ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమములో డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, దామరచర్ల జడ్పీటీసి అంగోతు లలిత, హాతిరాం నాయక్, చింతపల్లి సర్పంచ్ బానావత్ లలిత, పాల్గొన్నారు నాయక్, ప్రకాష్ నాయక్, బిక్షం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, షైక్ ఫయాజ్, చెన్ను రామారెడ్డి, వెంకట రెడ్డి తదితరులున్నారు పాల్గొన్నారు.

## వృద్ధుడిని బంధువులకు అప్పగించిన ఆర్కే ఫౌండేషన్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 27:**





మరుసుమల్లి గ్రామానికి చెందిన కీసర పున్నయ్య80 అనే వృద్ధుడు రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటల సమయంలో చలిలో దెందుకూరు బ్రిడ్జి పైన సొమ్మసిల్లి పడిపోయి ఉండగా దెందుకూరు గ్రామస్తులు పంచాయతీ గుమస్తా దోర్నాల కృష్ణ,షేక్ గాలి సాహెబ్ అతని పరిస్థితి గమనించి సపరియలు చేసి ఆర్కే ఫౌండేషన్ వారికి తెలియజేయగావెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ ల సహకారంతో వృద్ధుడిని ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించడం జరిగింది. పున్నయ్యకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కాగా మానసిక రుగ్మతతో బాధపడుతూ ఉన్నాడు.ఈరోజు పున్నయ్య మనవడు కోట శివకృష్ణ కు సమాచారం అందించగా అతడు వచ్చి వారి తాతయ్య పున్నయ్య ను స్వగ్రామం తీసుకువెళ్లడం జరిగింది. మతిస్థిమితం కోల్పోయి అటు ఇటు తిరుగుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్న పున్నయ్య సమాచారం అందుకున్న బంధువులు సంతోషంగా వారి తాతయ్యను తీసుకు వెళుతూ ఆర్కే ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.